సూర్య
నవ దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం । 20 । మార్చి । 2024 । పేజీలు : 10




## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



7 లో

# ఎన్నికల సమరానికి సంసిద్ధం



- కోడ్ కూతతో యాంత్రాంగం సన్నద్ధం
- తనిఖీ కేంద్రాలు, ప్రత్యేక బృందాలు ఏర్పాటు
- ఓటు నమోదుకు మరో అవకాశం
- పోలింగ్ శాతం పెంపునకు చర్యలు

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 19, మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల నగారా మోగడంతో అధికార యంత్రాంగం ఎన్నికల సమరానికి సంసిద్ధమవుతున్నారు. ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడంతో దీన్ని పక్కాగా అమలు చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. సరిహద్దుల వద్ద పోలీసులు తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేసి తనిఖీలు మొదలు పెట్టారు. ఎన్నికల ప్రకటన వెలువడడంతో యుద్ధ ప్రతిపాదికన

మిగతా 2లో..



వ్యక్తిగత ప్రయోజనాల కోసమే

## పార్టీ మారారు

- నిజమైన గులాబీ సైనికులు మావెంటే
- వైయస్ రాజశేఖర్ రెడ్డి భయపడితేనే భయపడలేదు
- పార్టీ మారుతున్నాను అనే మాటలు అవాస్తవం
- బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

8 లో



# కావాలనే...కక్ష కట్టారా...

- మోడల్ స్కూల్ పది పరీక్ష కేంద్రంలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అత్యుత్సాహం
- మోడల్ స్కూల్ సెంటర్లోనే రెండు గంటల పాటు తిష్ట
- భయభ్రాంతులకు గురైన విద్యార్థులు
- విద్యార్థుల లోదుస్తుల వరకు వికృత తనిఖీలు
- కొన్ని పాఠశాలల పేర్లు, రూమ్ నెంబర్లు చెబుతూ హల్చల్

2 లో





## పరకాల పట్టణ రజక సంఘం ఏకగ్రీవ ఎన్నిక



పరకాల, మార్చి 19, సూర్య న్యూస్: పరకాల పట్టణ రజక సంఘాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పరకాల పట్టణ నూతన రజక సంఘం అధ్యక్షులుగా మామిళ్ల పల్లి సారంగపాణి, ప్రధాన కార్యదర్శిగా మాదాసి రాంమూర్తి , ఉపాధ్యక్షులుగా పోచనపల్లి లక్ష్మణ్, నేరే ళ్ల రవి, సహాయ కార్యదర్శిగా ఎం. బుచ్చిబాబు, పి. సాంబయ్య, వి. నర్సింహా రాములు, ఎన్. సమ్మయ్య , కోశాధికారిగా మిడిదొడ్డి గణేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పరకాల పట్టణ రజక సంఘం ప్రధాన కార్యదర్శి మాదాసి రాంమూర్తి తెలిపారు.

# ఎన్నికల సమరానికి సంసిద్ధం

మొదటి పేజీ తరువాయి..

చర్యలు చేపట్టారు. ప్రతి అంశాన్ని అధికారులు స్వయంగా పరిశీలిస్తూ పారదర్శక ఎన్నికలకు పదును పెడుతున్నారు. వరంగల్, మానుకోట ఎంపి స్థానాలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు చేసేలా అధికారులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఎన్నికల నిర్వహణకు ఏఆర్‌ఓలు నియమించారు. డిస్ట్రిక్ట్ ఇంటలిజెన్స్ కమిటీ, ఎంసీఎంసీ కమిటీ, ఎలక్షన్ ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్, డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్, డిస్ట్రిక్ట్ మీడియా సెల్ , సోషల్ మీడియా సెల్, డిస్ట్రిక్ట్ కంప్లైంట్ అండ్ మానిటరింగ్ సెల్ కమిటీలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీంలు, అకౌంటింగ్ టీంలు ఇలా బృందాలను ఏర్పాటు చేశారు. వీరికి ఇప్పటికే శిక్షణ ఇచ్చి రంగంలోకి దించారు. వీరు పార్టీలు, అభ్యర్థుల ప్రచారాలు , ర్యాలీలు , సభలు , ఎన్నికల ఖర్చులకు సంబంధించిఅన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. వీడియో చిత్రకరణ ద్వారా వివరాలను ఎన్నికల అధికారులకు పంపిస్తారు. అకౌంటింగ్ సిబ్బంది ఖర్చుల వివరాలను నమోదు చేస్తారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమా వేశాన్ని నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని, ప్రతి అంశం ఎన్నికల నిబంధనలకులో బడి ఉంటుందని, ఎన్నికల ఫిర్యాదులు, అనుమతులు, సువిధ యాప్ ద్వారా ఆయా పార్టీల సభలు సమావేశాలకు సంబంధించి ముందస్తు అనుమతులను పొంద వచ్చని పేర్కొంటున్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన పోస్టర్ నుండి పాంప్లెట్ వరకు ప్రింటింగ్ చేసే ప్రతి దాని పై ప్రెస్ పేరు, సెల్ ఫోన్ నెంబర్ తదితర వివరాలను తప్పక అచ్చువేయాలని ఆ దిశగా స్పష్టమైన ఆదేశాలు ప్రింటింగ్ ప్రెస్ లకు అందచేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అయితే ప్రవర్తనా నియమావళి ఉల్లంఘిస్తే వారి పై చర్యలకు సిఫారసు చేస్తారు. సీ- విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదు లపై చర్యల కోసం కలెక్టరేట్ లో ప్రత్యేక గది ఏర్పాటు చేసి సిబ్బందిని నియ మించారు.

### ఓటు నమోదుకు మరో అవకాశం...

ఎన్నికల పోలింగ్ మే 13న జరగనుంది. దీంతో ఎన్నికల సంఘం ఓటు నమోదుకు మరో అవకాశాం కల్పించింది. ఏప్రిల్ 15వ తేది నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవచ్చు. అన్లైన్ ద్వారా లేదా నియోజకవర్గ ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి వద్ద నేరుగా నమోదుకు అవకాశం కల్పించారు.

### పోలింగ్ శాతం పెంపునకు చర్యలు

ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో తక్కువగా పోలైన కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచేలా చర్యలు ప్రారంభించారు. ముఖ్యంగా ఓటరు చైతన్యానికి స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారుల ఆదేశాల మేరకు అధికారులు స్వీప్ కార్యక్రమాల పై దృష్టి సారించారు. అంతే కాకుండా స్వీప్ కార్యక్రమాలలో విద్యార్థులను భాగస్వామ్యం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో విభిన్న కార్యక్రమాలు నిర్వహించాలని, ఓటరు చైతన్య కార్యక్రమాల పై సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం సాగించాలని సూచించారు.

# కావాలనే... కక్ష కట్టారా...

**జిల్లా అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చిన స్క్వాడ్ బృందం**

**పరీక్షా కేంద్రంలో పనిచేసిన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు**

**జిల్లా వ్యాప్తంగా చర్చనియాంశమైన నలుగురు విద్యార్థుల డిబార్**

**విధుల్లో ఉన్న అధికారులకు ఉపాధ్యాయులకు షోకాస్ నోటీసులు**

**ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వెనుక ఉండి నడిపించిందెవరు**




మంగళవారం మోడల్ పాఠశాలలో జరిగిన ఘటనపై జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపిస్తే అన్ని విషయాలు బయటకు వస్తాయని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. ఇది లా ఉండగా మోడల్ స్కూల్ పరీక్ష కేంద్రంలో నలుగురు విద్యార్థులను డిబార్ చేసిన ఘటనలో సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్మెంటల్ అధికారులను పరీక్ష విధుల నుంచి తొలగించి వారి పై ఆర్జెడీకి నివేదిక అందజేశామని అలాగే 4గురు ఇన్విజిలేటర్లను పరీక్ష విధుల నుండి తొలగించి మెమో జారీ చేశామని తదుపరి చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖ అధికారి రామ్ కుమార్ తెలిపారు.

భూపాలపల్లి సూర్య ప్రతినిధి/ గణపురం, మార్చి 19 మేజర్ న్యూస్: పదవ తరగతి పరీక్షల సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం అధికారుల తీరు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. తమ పరిధి దాటి విద్యార్థులను వికృతంగా తనిఖీలు చేయడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. వారి అత్యుత్సాహం, అతి వల్ల నలుగురు విద్యార్థులు డిబారయ్యారు. పూర్తి వివరాల్లోకి వెళితే 10వ తరగతి రెండవ రోజు మంగళవారం హిందీ పరీక్ష సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం మొదట గణపురం మండలం చెల్పూర్ పరీక్ష కేంద్రంలో కేవలం కొద్దిసేపట్లో తనిఖీలు పూర్తిచేసుకుని ఉదయం సుమారు 10 30 గంటల సమయంలో గణపురం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. సెంటర్లోకి అడుగుపెడుతూనే కొన్ని పాఠశాలల పేర్లు గదుల నెంబర్లు అడుగుతూ లోపలికి ప్రవేశించారు. మొదట కొందరు విద్యార్థులను అనుమానిస్తూ పరీక్ష రాస్తున్న సమయంలోనే వారిని పైకి లేపి చిట్టీలు తెచ్చారా అంటూ ప్రశ్నిస్తూనే భయభ్రాంతులకు గురి చేస్తూ లో దుస్తులను విప్పే ప్రయత్నం చేశారు. చిట్టీలు ఉన్నాయంటూ మరోసారి బెదిరించడంతో పాటు షర్టును పైకి లేపి పాయింటు లోపల నుండి చిట్టిలను తీశారు. అదేవిధంగా వారు టార్గెట్ చేసిన గదుల్లో ఉన్న విద్యార్థుల వద్దకు ప్రత్యేకంగా వెళ్లి వికృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నలుగురు విద్యార్థుల వద్ద చిట్టీలు దొరికాయని జిల్లా కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అదేవిధంగా మరొక విద్యార్థిని వద్దకు మూడుసార్లు వెళ్లి తనిఖీలు చేసే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాల్లా వేళ్లపడ్డ కనికరించకుండా కాళ్లతో తన్నే ప్రయత్నం చేశారు. బృందం ప్రవర్తన విద్యార్థులను తీవ్ర ఆందోళనకు గురి చేసింది. సుమారు రెండు గంటల పాటు ఇక్కడే తిష్ట వేసి పరీక్షా కేంద్రంలో బృందం హల్ చల్ చేశారు. ఒక దశలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను కూడా బెదిరించే ప్రయత్నం చేశారు. స్క్వాడ్ బృందం ఒకే చోట రెండు గంటల పాటు ఉండడం పలు ఆరోపణలకు తావిస్తుంది. కావాలనే కొందరు పరీక్ష కేంద్రాన్ని టార్గెట్ చేశారనే ఆరోపణలు వినవస్తున్నాయి. వారి పరిధి దాటి ప్రవర్తించారని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తనిఖీకి వచ్చే బృందాలు హుందాగా వ్యవహరించి విద్యార్థుల సమయపాలన వృధాకాకుండా చూడాల్సిందిపోయి విద్యార్థులను పరీక్ష రాయకుండా చేస్తున్నారని అపవాదులు మూటకట్టుకుంటున్నారు. పక్కా సమాచారం ఉందంటూ విద్యార్థులను నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ పేరు అడుగుతూ టార్గెట్ చేసినట్లు పరీక్ష రాసిన విద్యార్థులు తల్లిదండ్రులతో చెబుతూ కన్నీటి పర్యంతమయ్యా రు.



# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్,టౌన్,మార్చి19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాంటిసోరి హై స్కూల్, మరియు చైతన్య టెక్నో స్కూల్ లో పరీక్ష కేంద్రల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై ఎస్పీ పర్యవేక్షంచారు. పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, సెక్షన్ 144 అమలు లో





ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యం పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలను నో సెల్ ఫోన్ జోన్ గా పరిగణలోనికి తీసుకుపోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్ తెలిపారు.

## పార్టీ మారడం లేదు, బి.ఆర్.ఎస్.లోనే

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



తొర్రూరు మార్చ్ 19 మేజర్ న్యూస్ (సూర్య): తాను పార్టీ మారడం లేదని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు స్పష్టం చేశారు. తాను బిజెపి లో చేరుతున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని కొట్టి పారేశారు. నా పైన కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్య మంత్రి కే.సీ.ఆర్ సారధ్యంలో పార్టీ కోసం ఒక సైనికుడిగా పని చేస్తాను. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్, పాలకుర్తి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీని బలాహీనపర్చాలని ఇలాంటి దుష్ప్రచారం నాపైన చేస్తున్నారని ఆయన అన్నారు. కార్యకర్తలను తప్పుదోవ పట్టించేందుకు కొందరు చేసే దుష్ప్రచారాలని నమ్మవద్దు అని ఆయన తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా గణేష్



డోర్నకల్ మార్చ్ 19: మేజర్ న్యూస్ (సూర్య): డోర్నకల్ మండల బిజెపి అధ్యక్షులుగా వెన్నారం గ్రామ శివారు రామకుంట తండాకు చెందిన బానోత్. గణేష్ ని నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు వై. వెంకటేశ్వర్లు తెలిపారు. గణేష్ పది సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతు బిజెపి లో చురుకైన పాత్ర పోషిస్తుండటంతో ఆయనకు ఈ భాధ్యతలు అప్పగించినట్లు వారు తెలిపారు. గతంలో గిరిజన మెర్చా మండల అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసినట్లు తెలిపారు.

## మెసెంజర్ల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడండి

### సీఎం, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేత



కేసముద్రం, మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్రం లోని అన్ని మండల విద్యా వనరుల కేంద్రం (ఎమ్మార్సీ) కార్యాలయాల్లో పనిచేస్తున్న మెసెంజర్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని కోరుతూ మెసెంజర్ల యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు భిక్షపతి,రాష్ట్ర భాద్యులు ముఖ్యమంత్రి, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని మంగళవారం హైదరాబాద్ లోని ఆయన కార్యాలయం లో కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భం గా మెసెంజర్లు ఎదుర్కొం టున్న సమస్యలైన సర్వీస్ ను రెగ్యులరైజ్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు.గత 20 సంవత్స రాలుగా ఎమ్మార్సీల లో పని చేస్తూ..చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళదీస్తున్న మెసెంజర్లకు వేతన సవరణ లో న్యాయం చేయాలని, విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.ఈ మేరకు సీఎం, ప్రభుత్వ వ్యవహారాల సలహాదా రులు వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ..మెసెంజర్లు తక్కువ సంఖ్యలో ఉన్నందున వారి సర్వీస్ ను గుర్తిస్తామని.అదేవిధం గా వారి సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపబడటానికి కృషి చేస్తామని, రెగ్యులరైజ్ చేయుటకు సీఎంకు విన్నవిస్తామని హామీ ఇచ్చినట్టు మెసెంజర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బిక్షపతి తెలిపారు.



## మంచినీటి బావిని శుద్ధి చేయించాలి

మహబూబాబాద్,టౌన్,మార్చి19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని పతిపాక రోడ్డు లో గల 20వ వార్డు మంగళ్ కాలనీలోని సయ్యద్ రేష్మ ఆధ్వర్యంలో మంగళవారం మంచినీటి బావి వద్ద స్థానికులతో కలిసి ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ కమిషనర్ మరియు స్థానిక ఎమ్మెల్యే కాలనీవాసుల పై శ్రద్ధ చూపి వెంటనే కాలనీవాసులకు మంచినీటి అవసరాలు తీర్చాలని కాలనీకి దగ్గర్లో ఉన్న మంచినీళ్ల బావి ఒకటే ఉండడం మిషన్ భగీరథ నల్లాలు ద్వారా మూడు రోజులకు ఒక్కసారి నీరు రావడం వల్ల సరిపోవడం లేదని దాని వల్ల బావినీరు వాడడం బావి పక్కనే ఉన్న స్మశాన వాటిక నుంచి వచ్చే బూడిద తదితర వస్తువులు బావిలో పడి అందులో ఉన్న నీటిని తాగడం వల్ల చిన్నపిల్లలు కాలనీవాసులకు స్కిన్ ఎలర్జీ, వివిధ రోగాలతో జబ్బుల బారిన పడుతున్నారని వెంటనే మంచినీటి భావియందు శుద్ధి చేయించాలని మరియుఅందులో ఉన్న చెత్తచెదారాన్ని తీసివేసి బావి పైన ఒక కంచే ఏర్పాటు చేయాలనికాలినివాసులు మంచినీటి సౌకర్యం లేక సతమవుతున్నారనిమున్సిపాలిటీ సిబ్బంది త్వరగా స్పందించి మంగళ్ కాలనీలో మంచినీటి కోసం పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బావిని శుద్ధిచేసి బ్లీచింగ్ పౌడర్ వేసి మంచినీటి అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రేష్మ, భూక్య సుజాత, బాదావత్ నీలిమ భానోత్ కవిత, షేక్ రంజాన్, భానోత్ స్వాతి, సయ్యద్ ఫాతిమా, ఆగుర్తి స్రవంతి, ముత్యం అశ్విని పెద్ద ఎత్తున కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ జాతీయసేవ రత్నా అవార్డు పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జల సుమన్



ఏటూరునాగారం మార్చి 19. మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ ఉపాధ్యాయుడు, సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ కు ఉత్తమ జాతీయ సేవ రత్న అవార్డు రావడం జరిగింది. ఖమ్మం జిల్లా మధిర పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఆర్కే ఫౌండేషన్ ఓల్ ఏజ్ హోమ్ వారి మూడవ వార్షికోత్సవం ఆర్కే ఫౌండేషన్ మరియు ఆల్ ఇండియా ఎన్జీవోస్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లోని పలువురు ఉత్తమ సామాజిక సేవకులను గుర్తించి అవార్డులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏటూరునాగారంకు చెందిన హన్మకొండలో ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సామాజిక సేవకుడు గజ్జెల సుమన్ ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ- జ్యోతి, కేబీఆర్ ఫౌండేషన్ - గుంటూరు నిర్వాహకులు మరియు ఆల్ ఇండియా ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడవటిగంటి బాలరాజు, ఆజాద్ యూత్ ఫౌండేషన్ నిర్వాహకులు మల్లికార్జున్ మరియు పలువురు ఎన్జీవోలచే ఉత్తమ జాతీయ సేవ రత్న అవార్డు అందుకోవడం జరిగింది. గజ్జెల సుమన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పనిచేస్తూనే 17 సార్లు రక్తదానం చేయడంతో పాటు ఎంతో మందిచే రక్తదానం చేయించడం, వరంగల్, మధిర మరియు గుంటూరు తదితర ప్రాంతాలలోని అనేక అనాధాశ్రమాలు మరియు వృద్ధాశ్రమాలలో అన్నదానం చేయించడం జరిగింది. కరోనాకాలంలో రోడ్లపై, ఫుట్ పాత్ పై ఉన్న వారికి ఆహార పొట్లాలు అందించడంతో పాటు ఎంతో మందికి నిత్యావసర సరుకులు అందించడం జరిగింది.

# వేతనాలు వెంటనే చెల్లించండి

## వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు



ఏటూరునాగారం మార్చి 19. మేజర్ న్యూస్: సూర్య తెలంగాణ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏటూరునాగారం సామాజిక ఆసుపత్రి ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. 4 నెలల నుంచి జీతాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. ఒకవైపు చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న తమకు.. 4 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జీతాలు చెల్లించి తమను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గంగ భవాని, మాధవి, శ్వేత, విజయ్, కుమార్, గంగాధర్, భద్రయ్య, ప్రభుదాస్, అరుణ్, దేవేందర్, సునీల్, సుధాకర్, బతుకమ్మ, మానస తదితరులు పాల్గొన్నారు.

## లీకేజ్ అవుతున్న మిషన్ భగీరథ నీటిని దగ్గరుండి మరమ్మతులు చేయించిన స్పెషల్ ఆఫీసర్ దామోదర స్వామి కార్యదర్శిరమాదేవి



ఏటూరునాగారం మార్చి 19మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం లోని క్రాస్ రోడ్ ప్రాంతంలో వాటర్ ట్యాంక్ నుండి లీకేజ్ అవుతున్న నీటిని పైపులైను మరమ్మత్తులను చేపట్టారు. పంచాయతీ స్పెషల్ అధికారి దామోదర స్వామి కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో పైప్ లైన్ కు మరమ్మతులు నిర్వహించి ప్రెస్ క్లబ్ నుండి ఆనుకొని ఉన్న పైపులను తొలగించి వేరే మార్గం గుండా ప్రజలకు నేటి సరఫరాను చేసేందుకు పైప్లైన్ నిర్మాణం చేపట్టారు. గత కొద్దిరోజులుగా ట్యాంక్ నుండి నీరు సరఫరా బయటికి అవుతుండడంతో ప్రజలు భవన నిర్మాణ యజమానులు ఇబ్బంది పడ్డారు.ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామపంచాయతీ అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టారు.స్థానిక ప్రజలు వారికి కృతజ్ఞతలు తెలిపారు.






# సర్వేలన్నీ బిజెపి వైపే

## ఎంపీఅభ్యర్థి సీతారాం నాయక్

## మోడీచేసేఅభివృద్ధికి బ్రహ్మరథం పడుతున్నప్రజలు

నెల్లికుదురు మార్చి19మేజర్ న్యూస్(సూర్య): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోజరిపిన సర్వేలో భాగంగా సుమారు 80 శాతం సర్వేబిజెపి వైపే ఉన్నాయని మహబూబాబాద్ నియోజకవర్గ బిజెపిఎంపీఅభ్యర్థిఅజ్మీరసీతారాంనాయక్ అన్నారు.సోమవారం మహబూబాబాద్ కివెళుతూ మార్గమధ్యలో మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయానికివెళ్లిన ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ కి మండల అధ్యక్షుడుచందురాజుయాదవ్ ఆధ్వర్యంలోమండల నాయకులు ఘనమైన స్వాగతంపలికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరంఏర్పాటుచేసిన సమావేశంలో సీతారాం నాయక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధి పనులుని రంతరం ప్రజలకు అందాలంటే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి గెలవాలని అన్నారు.కార్యకర్తలు యువ నాయకులునూతన ఉత్సాహంతో వ్యవహరించి,అత్యధిక మెజారిటీతో బిజెపి ప్రభుత్వంని గెలిపించాలని అన్నారు. గతంలో ప్రజల కోసం తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్నానని,నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడమేనా లక్ష్యం అని అన్నారు.మనందరం కలిసికట్టుగాపనిచేస్తే ఖచ్చితంగాబీజేపీ ప్రభుత్వానికి విజయం వరిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నల్లాని పాపారావు,కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పర్నె ప్రభాకర్ రెడ్డి,కుక్కల ఐలయ్య,పెరమాండ్ల సాయి,ముస్తఫా,రాస యాకిరెడ్డి,పాలబిందెల మహేష్,కోటగిరిఅశోక్ గౌడ్,హరీష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తాం

## మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్



తొర్రూర్ మార్చ్ 19 మేజర్ న్యూస్ (సూర్య): మంచినీటి సమస్య తలెత్తకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ పీ శాంతి కుమార్ అన్నారు. మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా పాలేరు రిజర్వాయర్ యందు వాటర్ స్టోరేజ్ లేనందున మిషన్ భగీరథ వాటర్ తొర్రూర్ పట్టణానికి తగినంతగా ఇవ్వలేక పోతున్నామని మాదిరిపురం ఫిల్టర్ బెడ్ అధికారులు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు.. అట్టి సూచనల ప్రకారం తొర్రూర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ కు పట్టణంలో గల మంచినీళ్ల బావిని మరియు చర్ల బావిని శుభ్రపరిచి మరియు రిపేరు చేయించి తొర్రూర్ పట్టణ ప్రజలకు మంచినీటి సమస్యలు లేకుండా చూడవలసిందిగా ఆదేశించినారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ రెండు బావిలను శుభ్రము మరియు మరమ్మత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈ రెండు భావిలో వాటర్ టెస్ట్ కు గాను మాదిరిపురం ఫిల్టర్ బెడ్ ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు. అక్కడి అధికారులు వాటర్ టెస్టింగ్ చేసి రిపోర్టు సమర్పించడం జరిగినది. రిపోర్టు యందు ఈ యొక్క బావిలో వాటర్ ను కాచి చల్లార్చిన తర్వాతనే త్రాగాలని సూచించినారు.. పట్టణ ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని వృధా చేయరాదని అన్నారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ.ఈ. రంజిత్ మరియు వాటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతల గుర్తింపు పై అవగాహన



కేసముద్రం,మార్చి 19, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ నంబి కిషోర్ ఆధ్వర్యంలో,ఆర్ బి ఎస్ కె వైద్యులు డాక్టర్ కె. శివరాం నేతృత్వంలో చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతల గుర్తింపు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ శివరాం మాట్లాడుతూ.. చిన్న పిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించే విషయంలో ప్రతి గ్రామంలో ఉండే కుటుంబ సభ్యులకు ఆశ వర్కర్లు, అంగన్ వాడీలు పూర్తి సహకారం అందించాలన్నారు. పిల్లలకు పుట్టుకతో ఏర్పడే దృష్టిలోపం, గ్రహణ మొర్రి, డౌన్ సిండ్రోమ్, వంకర కాళ్లు, గుండె సంబంధిత వ్యాధులు, వినికిడి లోపం, రిటైనోపతి లాంటి లోపాల ను గుర్తించి ఆర్ బి ఎస్ కె వారికి పంపించి వారి ద్వారా డిఈఐసి కి పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స చేయించాలని డాక్టర్ కె. శివరాం తెలిపారు. చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించే విషయంలో ఎట్టి పరిస్థితులలో అశ్రద్ధ చేయవద్దని డాక్టర్ కె. శివరాం సూచించారు.ఈ కార్యక్రమంలో పిడిఎంఓ లు,ఎం ఎల్ హెచ్ పి ఎస్, స్టాఫ్ నర్సులు, ఆర్ బి ఎస్ కే స్టాఫ్, హెల్త్ సూపర్ వైజర్స్,కేసముద్రం పీహెచ్ సీ పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షా నిర్వహణను పరిశీలించిన కలెక్టర్



ములుగు, సూర్యప్రతినిధి మార్చ్ 19 (మేజర్ న్యూస్): జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా కేంద్రంలో త్రాగునీరు, కనీస మౌళిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించారు. ఎండల దృష్ట్యా వైద్య శిబిరం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడ పొరపాట్లకు తావివ్వకుండా నిబంధనల మేరకు పరీక్షల నిర్వహణ





చేయాలన్నారు. పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. భద్రతా సిబ్బంది అప్రమత్తంగా వుంటూ అన్ని భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 21 పరీక్షా కేంద్రాల్లో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన మొత్తం 3088 మంది విద్యార్థులకు గాను 3081 మంది విద్యార్థులు హాజరైనారని, 7 మంది విద్యార్థులు గైరజారయరని కలెక్టర్ తెలిపారు. 21 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 21 మంది శాఖాధికారులు, 2 ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్, 200 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణ అధికారి అప్పని జయదేవ్, చీఫ్ సూపరింటెండెంట్ తిరుపతి, డిఓ రవీందర్, తదితరులు ఉన్నారు.

## మహేశ్వం చెక్ పోస్ట్‌ను సందర్శించిన సిపి అంబర్ కిషోర్ ఝా



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ) : ఎన్నికల కమిషన్ ఎన్నికల తేదీలను ప్రకటించడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికల నిబంధనల అమలులో భాగంగా వరంగల్ పోలీస్ కమిష నరేట్ పరిధిలో చెక్ పోస్ట్ లను పోలీస్ లు ఏర్పాటు చేస్తున్నారు .ఇందులో భాగంగా నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ మహేశ్వరం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా తనిఖీలు నిర్వహించాల్సిన తీరును సంబంధిత పోలీస్ అధికారులను ఆయన అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.

## ఉప్పరపల్లిలో ఘనంగా పోషక పక్వాడ్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో మంగళవారం అంగన్వాడీ టీచర్లు విజయలక్ష్మ, ఉడుగుల రజితల ఆధ్వర్యంలో పోషక పక్వాడ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను, ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు. వాటి ద్వారా వచ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, ఆశ వర్కర్లు మాడుగుల లత, ఆయోషా, దొమ్మటి రాజమణి, తల్లులు, గర్భిణీ స్త్రీలు చల్ల పద్మ, అంజు, ప్రవళిక, కావటి అరుణ, రమ్య, పిల్లలు పాల్గొన్నారు.

# రజా కార్ సినిమాను చూసి ప్రతి ఒక్కరూ మన చరిత్రను తెలుసుకోవాలి

### బిజెపి మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్

ఏటూరునాగారం మార్చి 19. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలో మంగళవారం రోజున రజాకార్ సినిమాను చూసి ప్రతి ఒక్కరూ చరిత్రను తెలుసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు గాడి చర్ల రాజశేఖర్ అన్నారు. మంగళవారం రోజున మండల కేంద్రంలో గాడి చర్ల రాజశేఖర్ మండల కార్యకర్తలతో రజాకార్ సినిమాను వీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకారులు చేస్తున్న అన్యాలని ఎదిరించి పోరాడి ఎంతోమంది ఉద్యమకారుల పోరాటపటములను చిత్రంలో అద్భుతంగా చిత్రీకరించారు.దర్శకుడు యాట సత్యనారాయణ చిత్ర నిర్మాత గూడూరు నారాయణరెడ్డి ఖర్చుకు ఏమాత్రం వెనకాడకుండా చాలా అద్భుతంగా చిత్రీకరించినందుకు నాటి చరిత్ర ఇప్పటి తరానికి తెలియజేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి కర్నే సంపత్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జాడి రామరాజు నేత, జిల్లా నాయకుడు గంటపల్లి సత్యం, వావిలాల జనార్ధన్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కందడి యలంధర్, యువమోర్చా మండల అధ్యక్షుడు వినుకొల్లు చక్రవర్తి, ఎలుక పెల్లి శ్రీనివాస్, పడిదల శ్రీను, నరాల రవి, కందగట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు



# దివ్యాంగులు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



### ఏ.ఆర్.ఓ/బల్దియా కమీషనర్ అశ్విని తానాజీ వాకడే

### సాధారణ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో స్వీప్-2024 కార్యక్రమం

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చ్ 19 మేజర్ న్యూస్(సూర్య)దివ్యాంగులు ఓటు హక్కు ను సద్వినియోగం చేసుకోవాలని ఏ.ఆర్. ఓ /జిడబ్ల్యూఎంసీ కమీషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.సాధారణ లోక్ సభ ఎన్నికల నేపద్యం లో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రల్ పార్టిసిపేషన్) కార్యక్రమం లో భాగం గా మంగళవారం వరంగల్ జిల్లా పరిధి ఐ ఎం ఎ హాల్ లో దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ లకు ఓటు హక్కు వినియోగం పై ఏర్పాటు చేసిన చేసిన అవగాహన కార్యక్రమానికి కమీషనర్ ముఖ్య అతిధి గా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భం గా ఏ.ఆర్. ఓ మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు వేయడానికి దివ్యాంగుల సౌకర్యార్థం ర్యాంప్ ల ఏర్పాటు ప్రత్యేక క్యు లైన్లు తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, వరంగల్ తూర్పు నియోజక వర్గం లో సుమారు 12 వేల మంది దివ్యాంగ ఓటర్ లు ఉన్నారని, ఓటు హక్కు వినియోగించు కోవడాన్ని బాధ్యత గా భావించాలని, ఫాం-8 సమర్పణ ద్వారా పి డబ్ల్యు డి మార్కింగ్ ఇవ్వాలని, దివ్యాంగులు 12(డీ)సమర్పించి హోం ఓటింగ్




నమోదు చేయించుకొని ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉంటుందని కమీషనర్ తెలిపారు.ఈ సందర్భం గా దివ్యాంగ ఓటర్లచే ఓటర్ ప్రతిజ్ఞ నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్, తహశీల్దార్ ఇక్బాల్, టి ఎం సి రమేష్, దివ్యాంగ నాయకులు బండి రాజేందర్, చక్రపాణి, వాణి, సి ఓ లు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సిసి రోడ్డు పనులను ధర్మ తండా గ్రామంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ప్రారంభించారు.నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎస్ ఎఫ్ సి నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభోత్సవం చేశారు. పీసీసీ రోడ్డు పనులను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ధర్మ తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య శంకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, తప్పెట రమేష్, ఎస్టీ సెల్ మండల కార్యదర్శి బోడ రవి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య బాస్కర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు అమీరొద్దీన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, అమ్రు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు అబ్బులు, బోడ రవి, మాజీ సర్పంచ్ బాలు నాయక్, హంస వినోద్, బిచ్చం, బాలు, రమేష్, మంగ్య, శ్రీను, నర్సింహ, నర్సు, బాలు, ప్రవీణ్, శ్రీను, వాల్ సింగ్, జీవన్, నర్సు, జగ్గు, పంతులు, రాజు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆదేశాలు బేకాతార్

### యదేచ్చగా పాఠశాలలను నిర్వహిస్తున్న ప్రైవేట్ యాజమాన్యం పట్టించుకోని అధికారులు



మహబూబాబాద్,టౌన్,మార్చి19, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలల తరగతులను ఉదయం సాయంత్రం కొనసాగిస్తూ ప్రభుత్వ ఆదేశాలను బేకాతార్ చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎండ తీవ్రత ఎక్కువ కావడంతో ఈనెల 15 నుండి ప్రభుత్వ, ఇంకెక్కడ పాఠశాలలన్నీ ఒంటి పూట బడులను నిర్వహించాలని ఆదేశాలను జారీ చేశారు. అయితే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను యధావిధిగా కొనసాగిస్తున్నారు. దీనితో విద్యార్థులు ఎండ తీవ్రత సమయంలో కూడా తరగతులను వినవలసి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత జిల్లా అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పాఠశాలలపై అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే.

# పరకాల మైనారిటీ గురుకులంలో అడ్మిషన్లకు దరఖాస్తులు




ఆత్మకూర్ మార్చి 19, (సూర్య న్యూస్): పరకాల మైనార్టీ గురుకులం దామెర మండలంలోని ఒగ్లాపూర్ సైలని బాబా దర్గా సమీపంలో నిర్వహిస్తున్న బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీలత ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి ఇంగ్లీష్ మీడియం ఇంటర్ పదవ సంవత్సరం సిఇసి , ఎం ఇ సి. ఇంగ్లీష్ మీడియం లో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు . అదేవిధంగా 6 ,7 ,8 తరగతులకు కేవలం మైనార్టీ విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు, ఈ నెల 31 తేదీలోగా రీరీర్ట్.ఝుట్ఛ్జీట ఖ్ఛిజ్ఞ్చుఝ్చ్ఛు జౌె.జీఞ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కొరకు 7995057981, 9989 416061, 9963802350 గల నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలని కోరారు.

## అనుమానాస్పద లావాదేవీలను

# బ్యాంకర్లు గుర్తించాలి



### ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్, రూరల్, మార్చి19, మేజర్ న్యూస్ (సూర్య): మంగళవారం నాడు, కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాస్థాయిలో బ్యాంకర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యాభై వేల నుంచి పది లక్షల మధ్య డబ్బుల లావాదేవీలు జరిగితే కచ్చితంగా రసీదు ఉండాలని పేర్కొన్నారు. 10,లక్షల పైన లావాదేవీలు ఉంటే ఆదాయ పన్ను శాఖ పరిధిలోకి వెళ్తుందని చెప్పారు. జిల్లాలో ఏటీఎంల్లో డబ్బులు నింపేందుకు వచ్చే సెక్యూరిటీ వ్యాన్ లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. ఏజెన్సీలు పెద్ద మొత్తంలో డబ్బులు తరలించాలంటే తెలంగాణ సీఈఓ నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని అన్నారు. లాకర్స్ లో గోల్ ను పర్యవేక్షించి, క్యాష్ జెనరేట్ చేయడానికి క్యూఆర్ కోడ్ ను ఉపయోగించాలని, వెహికిల్ నంబర్ లను తనిఖీ చేయాలని వివరించారు. అలాగే ప్రతి రోజూ క్యాష్ డిపాజిట్ వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టరేట్ ప్రధాన సమావేశం మందిరంలో డిప్యూటీ ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో లతో జిల్లా ఎన్నికల అధికారి, అద్వైత్ కుమార్ సింగ్ పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్, ఎన్నికల విధులలో వివిధ ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ల ప్రాముఖ్యత తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్ రాము, తో శిక్షణ తరగతులు నిర్వహించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, ఎల్డీఎం ఆర్. సత్యనారాయణ మూర్తి ,బ్యాంకర్లు, ఎలక్షన్ సూపరిడెంట్ పవన్ కుమార్, పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన సిపి



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 19, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హనుమకొండలోని మార్కజీ హై స్కూల్లో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు తో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యల పై సిపి పరిశీలించారు. పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాల పై పోలీసులతో పాటు ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని , సెక్షన్ 144 అమలులో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులుగా ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. అనుమ తులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాల ను నో సెల్ ఫోన్ జోన్‌గా పరిగణ లోనికి తీసుక పోవడంతో పాటు పరీక్షా కేంద్రం పరిసరాల్లో జిరా క్స్ సెంటర్ల ను మూసి వేయాలని , ముఖ్యంగా సిసి కెమెరాల పని తీరుపై సంబంధిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు.

# శానిటేషన్ నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించండి

### బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

### వరంగల్ నగర పరిధిలో పలు ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పరిశీలన



వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 19 మేజర్ న్యూస్ (సూర్య): శానిటేషన్ నీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.మంగళవారం వరంగల్ లోని పోతన ట్రాన్స్ఫర్ స్టేషన్ తో పాటు వరంగల్ నగర పరిధిలోని పలు ప్రాంతాలలో నీటి సరఫరా సానిటేషన్ స్థితిగతులను కమీషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పోతన ట్రాన్స్ఫర్ స్టేషను పరిశీలించిన కమిషనర్ చెత్త తరలింపు విధానాన్ని, ప్లాంటు సామర్థ్యం, పనిచేసే విధానాన్ని ముఖ్య ఆరోగ్యాధికారిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం వరంగల్ బ్యాంక్ కాలనీ ప్రాంతం లో పర్యటించి



స్థానికులను నీటి సరఫరా తీరు ను అడిగి తెలుసుకుంటూ ప్రతిరోజు ఎంతసేపు నీరు సరఫరా అవుతుంది ? నీటి సరఫరా తీరును అధికారులు పర్యవేక్షిస్తున్నారా? నీటి పన్నులు చెల్లించారా?అని క్షేత్ర స్థాయి స్థితి గతులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంత పరిధి లోని ఈఎస్ఎల్ఆర్ కు ఎన్ని నల్లా కనెక్షన్ లు ఉన్నాయని ఏ ఈ ని అడుగగా సుమారు 3 వేలు ఉన్నాయని తెలుపగా, సానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా ఇదే ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య సిబ్బంది తో మాట్లాడిన కమిషనర్ ఉదయం ఎన్ని గంటలకు విధులకు హాజరవుతారని ?అడిగి తెలుసుకున్నారు,అనంతరం దేశాయి పేట గొల్ల వాడ లో పర్యటించి నీటి సరఫరా విధానాన్ని స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఎల్ బి నగర్ పద్మనగర్ ప్రాంతాల్లో నీటి సరఫరా తీరు ను స్థానికులను అడిగి తెలుసుకొని నీటి వృధా ను అరికట్టాలని, అవసరాల మేరకు నీటిని వినియోగించుకోవాలని ఆన్ ఆఫ్ సిస్టం ఏర్పాటు చేసుకోవాలని, లైన్ మెన్ లు ఎప్పటికపుడు లీకేజీలను అరికట్టెలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు.కమిషనర్ వెంట ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ శ్రీనివాస్ సానిటరీ సూపర్వైజర్ సాంబయ్యా డిఈ లు సారంగం రంగారావు కృష్ణమూర్తి రవీందర్ ఏఈలు సౌజన్య సతీష్ సానిటరీ ఇన్స్పెక్టర్లు శ్యామ్ రాజ్ ధరమ్ సింగ్ ఎల్లా స్వామి తదితరులు ఉన్నారు.

## వ్యక్తిగత ప్రయోజనాల కోసమే

# పార్టీ మారారు



హనుమకొండ టౌన్, మార్చి 19, మేజర్ న్యూస్ : పార్టీ మారిన వారందరు వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీ మారారు అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ అన్నారు. హన్మకొండ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ లతో కలిసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ ప్రజలే మార్పు కావాలని కోరుకున్నారు. ఇప్పుడు ఆ ప్రజలే బిఆర్ఎస్ ను ఓడించి తప్పు చేశామని అంటున్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలన ప్రజలను మోసం చేసింది.డిసెంబర్ 9 న కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రుణమాఫీ చేస్తాం, రైతుబంధు వేస్తామని మోసం చేశారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 2500లు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలో ఇప్పటికి వరకు 2 పథకాలు మాత్రమే అమలు చేశారు అని అన్నారు. పార్లమెంటు ఎన్నికల వేళ ఉచిత కరెంటు, 500 లకే గ్యాస్ అని చెప్పి ప్రజలను ఎన్నికలు అయిపోయిన వెంటనే ఈ స్కీమ్ లను ఎత్తేస్తారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన స్కీమ్ లను ఎందుకు అమలు చేయలేక పోతున్నారు. రేవంత్ రెడ్డి కి మొదటి నుండి మాయమాటలు చెప్పడం అలవాటు.100 రోజుల పాలనలో తెలంగాణ లో పంటలు ఎండిపోయాయి, కరెంటు రావడం లేదు, తాగునీరు అందడం లేదు దీనికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమే. ఎండిపోయిన పంటలకు 20 వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన పార్టీ తరుపున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడైనా ప్రజలా పక్షాన నిలబడి కోట్లాడుతుందని ఆయన అన్నారు. మీరు పార్టీ మారుతున్నారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు తనపై వస్తున్న ఆరోపణలు తప్పు అని తను పార్టీ మారడం లేదు బిఆర్ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీవికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి కడియం కావ్య, మాజీ రైతుబంధు కమిటీ అధ్యక్షురాలు లలిత యాదవ్, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### ఎంపిఓ దాడి పట్ల నిరసన

పరకాల, మార్చి 19, సూర్య న్యూస్: నాగర్ కర్నూల్ జిల్లా కొడేరు మండలం ఎంపిఓపై ఎంపిపి దాడిని నిరసిస్తూ మంగళవారం పరకాల మండల పరిషత్ కార్యాలయం ఎదుట అధికారులు నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా కొడేరు మండలం ఎంపిఓపై ఎంపిపి దాడిని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండి స్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మా ట్లాడారు. కార్య క్రమంలో ఎంపిఓ ఇమ్మడి భాస్కర్, ఎపిఓ ఇందిరా, కార్యాలయ సూపరింటెండెంట్ శైలశ్రీ, పంచాయతి కార్య దర్శులు , కార్యాలయ సిబ్బంది , నాల్గవ తరగతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



రాయపర్తి మార్చి 19 (మేజర్ న్యూస్ సూర్య): గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మైలారం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది గ్రామస్తులు మృతుని బంధువుల వివరాల ప్రకారం మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వల్లపు ఉప్పలయ్య 70 అనే వ్యక్తి మంగళవారం అదే గ్రామంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు వారు తెలిపారు మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

### పునీత బోజప్ప మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని బోజిపేట నారాయణ తండా గ్రామంలో పునీత బోజప్ప మహోత్సవ కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజలు ఎల్లవేళలా సుఖ సంతషాలతో ఉండాలని ఆ యేసు యొక్క ఆశీస్సులు నిండుగా ఉండి ప్రజలందరూ బాగుండాలని అన్నారు. అంతేకాక ప్రభువు చూపిన శాంతి మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల కమిటీ నాయకులు, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ సర్పంచులు,మాజీ ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## కంకర పోశారు... బిటి వేయడం మరిచారు...!

### ఇబ్బందులు పడుతున్న జగ్గు తండా వాసులు, వాహనదారులు, ప్రయాణికులు వెంటనే బిటి రోడ్డు వేయాలని డిమాండ్

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): కంకర పోసి బిటి వేయడం మర్చిపోవడం తో ఆ కంకర రోడ్డు గుండా వెళ్లాలంటే జగ్గు తండావాసులు, వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భోజేర్వు గ్రామ ప్రధాన రహదారి నుండి జగ్గు తండా వరకు బిటి రోడ్డును మంజూరు చేసి





పనులను ప్రారంభోత్సవం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్ రోడ్డు పై మొరం పోసి దాని పై కంకర పరిచి బిటి వేయకుండానే వదిలేశాడు. కొన్ని నెలలు గడుస్తున్నా కంకర రోడ్డు పై బిటి వేయకపోవడంతో ఆ కంకర రోడ్డు గుండా ప్రయాణించాలంటే ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కంకర రోడ్డు గుండా వెళ్తూ జారి కింద పడడంతో కొంతమంది గాయాల పాలైనారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వంలోని పాలకులు, సంబంధిత అధికారులు స్పందించి బిటి రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని తండావాసులు, వాహనదారులు, ప్రయాణికులు, పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# దుర్గమ్మ తల్లి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్టాపన



## ప్రత్యేక పూజలు చేసిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

తొర్రూర్. మార్చ్ 19 మేజర్ న్యూస్ (సూర్య) గుబ్బడి తండాలో తండా వాసుల ఆహ్వానం మేరకు దుర్గమ్మ తల్లి నూతన ఆలయ మరియు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనుటకు తొర్రూర్ నుండి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి వెళ్ళినారు. రాయపర్తి. మండలం గుబ్బడి తండ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినారు. ఆలయంలో ఝాన్సీ రాజేందర్ రెడ్డి కి శాలువా కప్పి సన్మానం చేసినారు. కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి. రవీందర్ రెడ్డి, కృష్ణమాచార్యులు, మాచర్ల. ప్రభాకర్ ,సరికొండ. కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు ,ఉల్లేంగుల. నరసయ్య, ఇల్లందుల .భగవాన్, నరసింహారెడ్డి, పవన్, అధ్యక్షులు. మచ్చ .రమేష్ ,కుంట .రమేష్, మహమ్మద్ ,మచ్చ .నీలయ్య, గారె. బిక్షపతి, కోతి. వీరన్న ,మాజీ. ఎం.పి.టి.సి .గోవింద్, గుగు లోతు.



విజయ్ నాయక్ ,యాదగిరి, కృష్ణ ,రామ ,నరేందర్ ,సొమ్లా, నాయక్ జలగం .యాకయ్య ,ఎస్కే. రఫీ, ప్రవీణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పోలీసుల కవాతు..



వేలేరు. మార్చి 19 సూర్య న్యూస్ పార్లమెంట్ మండలంలోని ఎర్రబెల్లి ఎస్ ఐ డి హరిత ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో కలిసి మంగళవారం కవాతు నిర్వహించారు. గ్రామ ప్రధాన రహదారి వెంట పోలీసుల కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై. హరిత మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవడం కోసమే కవాతు నిర్వహిస్తున్నట్టు తెలిపారు..

## సహాయం అందించిన పెస్టిసైడ్స్ సీడ్స్ యూనియన్



మంగపేట, మార్చి 19, సూర్య(మేజర్ న్యూస్): పెస్టిసైడ్ యూనియన్ అధ్యక్షుడు బైరెడ్డి మల్లారెడ్డి ఆద్వర్యంలో ఏటూరు నాగారం మరియు మంగపేట మండల యూనియన్ సభ్యుల సహకారంతో పెస్టిసైడ్ కంపెనీ లో పనిచేసే జనగాం చెన్నేశ్వర్ రావు అమ్మ దశ దిన కర్మలకు తమ వంతు చిరు సహాయం అందించారు. అధ్యక్షుడు మల్లారెడ్డి మాట్లాడుతూ సహాయం అందించిన యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో పోలూరి సంతోష్ , బేగ రవి, బాలకృష్ణ, బొల్లే మల్లేష్ పాల్గొన్నారు.

# పుల్లయ్యబోడు తండాలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): సిసి రోడ్డు పనులను పుల్లయ్యబోడు తండాలో కాంగ్రెస్ నాయకులు మంగళ వారం ప్రారంభించారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఎస్ఎఫ్ సి నిధుల నుండి సుమారు 5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభోత్సవం చేశారు. ఈ సిసి రోడ్డు పనులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా పుల్లయ్య బోడు తండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్య ఈర్య మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆశీస్సులతో మరిన్ని నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సద్దయ్య, మాజీ ఎంపీటీసీ బిల్లా ఇంద్రసేనారెడ్డి, లక్క విజయ్, సుందర్, ధర్మ, రమేష్, మోహన్, దేవసింగ్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు రాజుయాదవే

## జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని



నెల్లికుదురుమార్చి 19 మేజర్ న్యూస్(సూర్య): రెండు మూడు రోజులుగా మండల అధ్యక్షుడు ఎవరులేరుఅనేవాదనలుకల్పితాలని వాస్తవానికి బిజెపిమండలఅధ్యక్షులు చందు రాజుయాదవేనని జిల్లా ఉపాధ్యక్షులు నల్లానిపాపారావు అన్నారు. మంగళవారంమండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు రాజునే అని ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు పాపారావు మాట్లాడుతూ వివిధగ్రామాలభూత్ అధ్యక్షులసహకారంతో ఏకగ్రీవంగాచందు రాజు యాదవ్ నిఎన్నుకున్నామని,గతం నుండి కూడా రాజు మండల అధ్యక్షుడుగా కొనసాగుతున్నాడని, పార్లమెంట్ ఎన్నికల వరకు కూడా రాజుయాదవ్ కొనసాగుతారని అన్నారు.ఎవరు ఎన్ని విధాలుగా చెప్పినారాజు యాదవ్ మండల అధ్యక్షుడు అని అన్నారు.రాజు యాదవ్ పార్టీబూతులు సమావేశాలను ప్రతిష్టంగా బలోపేతానికి ప్రత్యేకంగాఎనలేని కృషి చేశారని.గ్రామగ్రామానబూతుఅధ్యక్షులనునియమించిన ఘనత రాజు యాదవ్ కెదక్కుతుందనిఅన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లాఅధ్యక్షులుప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మైనార్టీ మోర్చా మహమ్మద్ ముస్తఫా,ఓ బి సి మోర్చా వైస్ ప్రెసిడెంట్ కోటగిరి అశోక్, బూత్ అధ్యక్షులుపాలబిందెలమహేష్,నవీన్, రాము,శీను, సుందర్, యాకిరెడ్డి, రంజిత్, కుక్కల ఐలయ్య, హరీష్, లక్ష్మణ్, సుధాకర్, యువ మోర్చా నాయకులు శివ సాయి, ప్రకాష్, సోషల్ మీడియా నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు

## మెపా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్‌ను సన్మానించిన ముదిరాజ్ జాక్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): ఇటీవల మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పులి దేవేందర్ ముదిరాజ్ ను హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వతీ పరిషత్ ఆడిటోరియంలో ముదిరాజ్ జాక్ అధ్యక్షులు పోలకం లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. పులి దేవేందర్ ముదిరాజ్ జాతి అభివృద్ధి కోసం కేటాయిస్తున్న సమయం చాలా గొప్పదని ఆయన అడుగు జాడల్లో ముదిరాజ్ యువత ముందుకు రావాలన్నారు.ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని అటు ఉపాధ్యాయ వృత్తి, ఇటు సమాజ సేవ చేస్తున్న దేవేందర్ సమాజ సేవకుడిగా రాణించడం గొప్ప అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జాక్ రాష్ట్ర అధ్యక్షులు పొల్కం లక్ష్మినారాయణ ముదిరాజ్, లింగాల పుస్పలత, నీరజ ముదిరాజ్, వీణ ముదిరాజ్, ఈటెల జమున, మాధవీలత, మాజీ మంత్రి పుష్పలత, గోనెల సమ్మయ్య, దారం యువరాజ్, మెపా రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ జగన్ మోహన్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి బోట్లపల్లి సంజీవన్ ముదిరాజ్, సదానందం, మహేందర్ లతో పాటు వివిధ జిల్లాల జాక్ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలకు సమయానికి రాని ఉపాధ్యాయులు

**ప్రార్థన సమయంలో ఇద్దరు టీచర్స్ మాత్రమే హాజరు**

**ఈ నిర్లక్ష్యం అధికారులదా! ఉపాధ్యాయులదా!**

**కోమటిపల్లి పాఠశాల దుస్థితి**

**ఇదే విధంగా కొనసాగేనా!**

**పాఠశాలలో విద్యార్థులకు అన్యాయం**

**జరుగుతుంది దీనికి కారణం ఎవరు?**

**నిమ్మకునీరేత్తనట్లు అధికారులు**

**ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ**

**అధ్యక్షుడు కూరిల్లి సతీష్**




ఇనుగుర్తి మార్చ్ 19 మేజర్ న్యూస్( సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలో కోమటిపల్లి గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి ఉపాధ్యాయులు పాఠశాలకు సరైన సమయానికి రావడం లేదు అని అన్నారు. ఈ సందర్భంగా ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూరెల్లి సతీష్ మాట్లాడుతూ.. గత సంవత్సరం నుండి ఉపాధ్యాయులు పాఠశాలకు సరైన సమయానికి రావడం లేదు ప్రార్థన సమయంలో ఇద్దరు ఉపాధ్యాయులతో మాత్రమే ప్రార్ధన చేయించడం జరుగుతుంది ఇంకా కొంతమంది ఉపాధ్యాయులు సరైన సమయం పాటించకపోవడం వల్ల పిల్లలకు తగిన న్యాయం జరగడం లేదు. కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు సరైన సమయంలో రానటువంటి ఆ ఉపాధ్యాయులపై చర్య తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయుల సరైన సమయానికి రాకపోతే ఉపాధ్యాయులు ఇలా వస్తారు మరియు పిల్లలకు న్యాయం ఎక్కడ జరుగుతుంది అని తీవ్రంగా ఖండించారు.




**జిల్లా విద్యాధికారి వివరణ:**

చరవాణిలో మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సరైన సమయానికి రావడం లేదు అనే విషయాన్ని నా దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను తప్పకుండా ప్రత్యేక బృందంతో వచ్చి సరైన సమయానికి పాఠశాలకు రానటువంటి ఉపాధ్యాయుల పైన తప్పనిసరిగా కఠిన చర్యలు తీసుకుంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోమటిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల మల్లేశం, కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ మల్లం అజయ్, స్కూల్ మాజీ వైస్ చైర్మన్ అల్లి వెంకన్న, మెరుగు సతీష్, కోరుకొండ శ్రీనివాస్, జనగం శ్రీకాంత్, ఓరా సుధాకర్, ఆరెందుల రాజు, రామగిరి జయంత్ కుమార్, అల్లి మురళి, పిట్టల రవి, మరియు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.




# రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది)

# గుడిసె కాలనీ వాసులకు మౌలిక వసతులు కల్పించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి**

ఖిలా వరంగల్ మార్చ్ 19 మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ శివనగర్ లోని సిపిఐ జిల్లా ఆఫీస్ లో రామ సందీప్ అధ్యక్షతన లో జక్కలొద్ది సమితి సమావేశం జరిగింది ఈ మీటింగ్ కి ముఖ్య అతిధిగా సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పాల్గొన్నారు మీటింగ్ ని ఉద్యేశించి మేకల రవి మాట్లాడుతు రామ సురేందర్ నగర్ (జక్కలోద్ది) ఏళ్ళ తరబడి నివాసాలు ఏర్పాటు చేసుకొని చీకట్లో, మురుగులో నివాసం ఉంటున్న రామ సురేందర్ నగర్ జక్కలోద్ది గుడిసె వాసులకు మౌలిక వసతులు కల్పించలని సిపిఐ జిల్లా కార్యదర్శి అన్నారు. ప్రజా పాలన లో భాగంగా నిరుపేదలైన జక్కలోద్ది గుడిసె వాసులకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ పతకం క్రింద 5 లక్షల ఇవ్వాలని అధికార పార్టీ ని కోరారు ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ పేద ప్రజలను ఆదుకోవాలని అన్నారు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతతత్వ బిజెపి పార్టీకి బుద్ధి చెప్పాలని లౌకిక వాద శక్తులను అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు పార్టీ జిల్లా సహాయకార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి 2700 కుటుంబాలు జక్కలోద్ది రామ సురేందర్ నగర్లో నివాసం ఉంటున్నారు అన్నారు. గుడిసె కాలనీ వాసులు రాత్రి వేళల్లో చీకట్లో ఉండాల్సి వస్తుందని వర్షం పడితే రోడ్లు, మురుగు కాలువలు లేక మురుగులోనే మగ్గిపోతున్నారని అన్నారు. ఇళ్లల్లో కరెంటు సౌకర్యం, వీధుల్లో లైట్లు లేక చీకట్లో ఉండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని కోరారు . వెంటనే ప్రభుత్వం స్పందించి జక్కాలోద్ది రామ సురేందర్ నగర్ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు . రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులు ఓట్ల కోసం కాలనీకి రావాలంటే సమస్యలు పరిష్కరించాల్సిందేనని అన్నారు. అధికార పార్టీ అధికారులు స్పందించికాలనీలో మంచినీటి సౌక ర్యాన్ని కల్పిస్తూ రేషన్ షాప్ కూడా ఏర్పాటు చెయ్యాలని కోరారు , అదేవిదంగా నిరుపేదలైన కాలనీ వాసులకు పింఛన్ లు కాలనీకి వచ్చి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యవర్గ సంగి ఎల్లేందర్ సిపిఐ జిల్లా నాయకులు యాకాంబ్ర చారి సిపిఐ మండల నాయకులు రాజేందర్ సిపిఐ రామ సురేందర్ నగర్ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు, సెక్రటరీ గజ్జ చందు కమిటీ సభ్యులు కొత్తూరు అనీల్ కొత్తూరు రాజు జన్ను భరత్ బక్కి శివ కలకోట శ్యామ్ వెంకటేశ్వర్లు, బూడిద వెంకటేశ్వర్లు యాకయ్య,దసరాపు అనీల్, కోటేశ్వర్, లక్ష్మణ్ మాదాసు దీపక్,సునీల్,జిట్ట గణేష్, శ్రీనివాస్ చిలగాని రాజు సుమలత, ఎండీ పాషా,బొంత సంపత్ గోళ్లేనా సంపత్ రవీందర్ ఎండీ సలీం, ఎండీ రఫీక్, పూల రాకేష్,రేవతి,కోమల ఓర్సు రేణుక, షాహిన్,నిమ్మల లావణ్య, మరిగిద్దె లావణ్య, రత్న అనూష కూన రాధికా ఉమ ప్రమీల సవిత, స్వప్న, పాల్గొన్నారు.




